విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 10, డిసెంబర్ 2024

తాగునీరు అందివ్వండి

విశాలాంధ్ర-కూడేరు: తాగునీటి సమస్యపై కుడేరు మండలం పి.నారాయణపురం గ్రామ సచివాలయం వద్ద తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. సిపిఐ తాలూకా కార్యదర్శి కామ్రేడ్ జె.మల్లికార్జున పాల్గొని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. వారం రోజు లోపల శ్రీ కొల్లాపూర్ అమ్మ కట్ట వద్దనున్న 30 కుటుంబాలకు తాగునీటి సమస్య పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రామంలో తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న 30 కుటుంబాలుసచివాలయం దగ్గర ఉన్న ట్యాప్‌ని ఉపయోగించుకొని ఇక్కడే వారి దిన కృత్యాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. పి.నారాయణపురం ప్రజలు తలారి రామాంజనేయులు, కుమ్మతి చెన్న కేశవరెడ్డి, లాలీగోపాల్, లాలి రామాంజనేయులు, లాలి రామప్ప, లాలిసాయి, తలారి అక్కమ్మ, లాలి ముత్యాలమ్మ, కుమ్మితి ఆదిలక్ష్మి, లాలి పెద్దయ్య, తలారి హనుమంతరాయుడు, కొల్లక్క పాల్గొన్నారు.

ఆదానీని వెంటనే అరెస్టు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

విశాలాంధ్ర-రాప్తాడు: మోడీ ఆర్థిక విధానాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్న ఆదానీని వెంటనే అరెస్టు చేసి అతని ఆస్తులను ప్రజలకు పంచాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. దేశంలో విద్యుత్తుకు సంబంధించిన ఒప్పందంలో ఆదానీపై వచ్చిన ఆరోపణలపై సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో రాప్తాడులో నిరసన, ర్యాలీ చేశారు. అయన మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఆదానీ అవినీతి రాజ్యమేలుతోందన్నారు. దీనిపై పార్లమెంటులో సిపిఐ తో పాటు ఇతర పార్టీలు జాయింట్ యాక్షన్ కమిటీ నిజాలను నిగ్గు తేల్చాలని పార్లమెంటును స్తంభింప చేస్తున్నా మోడీలో ఏమాత్రం చలనం లేదన్నారు. దేశంలో విద్యుత్తుకు సంబంధించిన ఒప్పందంలో భాగంగా అమెరికాలో కూడా ఆదానీపై నమోదైన కేసుకు సంబంధించి దేశంలో నలుగురు సీఎంలకు లంచాలు ఇచ్చామని ఆరోపణలు బయటకు వచ్చాయని వాటిపై దర్యాప్తు జరపాలన్నారు. ఇదే విషయంలో ఏపీకి సంబంధించి గత సీఎం జగన్‌కు రూ.1750కోట్లు లంచం ఇచ్చారని అమెరికా కోర్టులో ఎఫ్ఐఆర్ నమోదయిందంటే ఇంతకంటే దౌర్భాగ్య పరిస్థితి ఏముందన్నారు. తిరుమల లడ్డూకు అప్రతిష్ట పడిందని ప్రచారం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ ఏపీకి సంబంధించి ఆదానీ వ్యవహారంపై జగన్‌పై గాని, ఒప్పందాలను రద్దు చేసే విషయంలో ఏ మాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. ఆదాని వ్యవహారంలో మోడీ, చంద్రబాబు, పవన్, జగన్ అంతా ఒకట య్యారని దీన్ని బట్టి స్పష్టమవుతోందన్నారు. ప్రభుత్వ సంస్థలను ఆయనకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఇందులో విద్యుత్ సంస్కరణల ఒప్పందం ఆదాని చేతుల్లో పెట్టడానికి ఈ బిల్లును పార్లమెంటులో మోడీ దొడ్డిదారిన ఆమోదించుకున్నారన్నారు. ఆదానీ వ్యవహారంపై బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతూ ఆయన్ను కాపాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, సహాయ కార్యదర్శి జి. శ్రీకాంత్ చలపతి, జి.నరేష్, రూరల్ మండల సహాయ కార్యదర్శి రాజేష్, దుర్గాప్రసాద్, ఏఐవైఫ్ ధనుంజయ, నాయకులు మన్నిల వెంకటరాముడు, బుల్లె నగేష్, రైతు సంఘం నాయకులు మౌలాలి, శ్రీనివాసులు, శేషమ్మ, రమణమ్మ, సంజీవులు, నారాయణస్వామి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపు

విశాలాంధ్ర-అనంతపురం: రాయదుర్గం పట్టణంలో జనవరి 7 తేదీన నిర్వహించనున్న ఏఐవైఎఫ్ 20 జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఐవైఎఫ్ కార్యకర్తలు నాయకత్వం, నిరుద్యోగులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపునిచ్చారు. స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో 18వ ఏఐవైఎఫ్ నగర మహాసభలు నిర్వహించారు. నగర మహాసభలకు ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, రమణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ అధ్యక్షులు ఆనంద్ జిల్లా ఉప్ప అధ్యక్షుడు మోహన్ కృష్ణ, దేవ హాజరయ్యారు. ముందుగా జాఫర్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న తప్పుడు వాగ్దానాలతో బీజేపీ ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. కులం, మతం పేరుతో విద్యార్థులు, ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. "దేశంలో ఇరవై ఎనిమిది లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఒకవైపు కొందరి దగ్గర సంపద పోగుబడడం పెరిగేకొద్దీ అత్యధిక మంది కొనుగోలు తగ్గుతోందన్నారు. ఇది మరింతగా నిరుద్యోగాన్ని పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5 వేల కోట్లకు పైగా ఆస్తులు, వనరులను కూడబెట్టిన 'అచ్ఛే దిన్' బీజేపీకే వచ్చిందన్నారు. కోట్లు సంపాదించడం ప్రారంభించిన చేతినిండా పెట్టుబడిదారులకు మంచి రోజులు వచ్చాయన్నారు. కోట్ల విలువైన బ్యాంకు మోసాలకు పాల్పడిన బ్యాంకు దొంగల (మెహుల్ భాయ్, నీరవ్ భాయ్, విజయ్ భాయ్, సందేశరా భాయ్ తదితరులకు) ' వచ్చిదాని 5,40, వేల కోట్లు. కరోనా, ద్రవ్యోల్బణం మధ్య లక్షల కోట్లు సంపాదించిన హెూర్డర్లు, బ్లాక్ మార్కెటర్లకు దక్కిందన్నారు. యువత డ్రగ్స్ గంజాయి నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయన్నారు. ప్రతి రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ... జిల్లా మహాసభల్లో రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న దాడులకు ,వివిధ సామాజిక, ఆర్థిక రాజకీయ, అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అనంతపురం ఏఐవైఎఫ్ నగర నూతన కమిటీ అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సురేంద్ర, గణేశ్,నగేష్ సహాయ కార్యదర్శులు రాంబాబు ముజీర్ కోశాధికారిగా అశోక్ తో 31 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి అలిపిర ఏఐవైఎఫ్ మాజీ నగర అధ్యక్ష కార్యదర్శులు గాదిలింగప్ప, చాంద్బాషా, జమీర్, తదితరులు పాల్గొన్నారు..

రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య

సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-పుట్లూరు: కేంద్ర ప్రభుత్వం రైతులపై అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా పుట్లూరు మండల తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెద్దయ్య మాట్లాడుతూ రైతులు మద్దతు ధరకు ఎంఎస్ పి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో కేంద్ర ప్రభుత్వం రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని దీనిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టు పడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా బీజేపీ పారిపోతోందన్నారు. గౌతమ్ ఆదాని అక్రమాలపై అమెరికా ఎఫ్‌బిఐ స్పష్టంగా నివేదిక ఇచ్చారని, ఆ నివేదికలో 4 రాష్ట్రాలకు ముడుపులు చెల్లించినట్లు పొందుపరచారన్నారు. గౌతమ్ ఆదానికి బినామీగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఆదానిపై ముడుపులు తీసుకున్నవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భయపడుతోందన్నారు. మణిపూర్‌లో అత్యాచారాలు, హత్యలు,మానభంగాలు ఎక్కువ అవ్వడంతో శాంతి భద్రతలు క్షీణిస్తోందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో ఒకే పార్టీ ఉంటే అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టీని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటలపై మారణ హెూమం సృష్టిస్తున్నారని, మణిపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మందిరాలు మసీదులు యధావిధంగా ఉంచాలని చట్టం చెప్పినా బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని, బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి,పెద్దన్న, బాలు, సురేంద్ర, బాలరంగప్ప, అదెన్న యాదవ్, నడిపి నారాయణ, నవీన్, వినయ్ పాల్గొన్నారు.

భాష్ప వాయువు ప్రయోగం దుర్మార్గం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంజాబ్ రైతు సంఘాలు పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని చేపట్టిన ధర్నాలో కేంద్ర ప్రభుత్వం రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అన్నారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు శ్రీరాములు వృత్తిదారుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలవేముల సూరి ఏఐటీయూసీ నాయకులు ఉమాగౌడ్, రవికుమార్, రమణ పాల్గొన్నారు.

కూడేరులో సీపీఐ నిరసన..

విశాలాంధ్ర-కూడేరు: రైతు వ్యతిరేక విధానాలపై సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున మాట్లాడుతూ రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అన్నారు. పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టు పడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా బి . జె.పీ.పార్టీ పారిపోతోంది అన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటీలపై మారణహెూమం జరుగుతోందన్నారు. మణిపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణ పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఆయకట్టుకు నీరివ్వాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున కలెక్టర్‌కు వినతి..

విశాలాంధ్ర-అనంతపురం: హంద్రీనీవా లైనింగ్ కాదు 10 వేల క్యూసెక్కులకు కాలువను వెడల్పు చేసి ఆయకట్టుకు నీరివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున సోమవారం జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ... ఎన్నికల హామీని అమలు పరచకుండా జీడిపల్లి నుండి లైనింగ్ చేయడం అంటే జిల్లా ప్రజానీకానికి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసినట్లు ఆరోపించారు. అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు జిల్లాకు ఒకవరం లాంటిదని నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న జిల్లాకు హంద్రీ నీవ ద్వారా తాగునీరు సాగునీరు అందించాలని డిజైన్ చేసినారన్నారు. ప్రస్తుతం వస్తున్న నీరు వల్ల తాగునీరుతో పాటు భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల క్రింద ఆయకట్టుకు నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం వస్తున్న 40 టీఎంసీలకు ఉన్న కాలువను కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో పదివేల క్యూసెక్కులకు కాలువను పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీని అమలుపరచ కుండా ప్రస్తుతం జీడిపల్లి నుండి కాలువను లైనింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లా రైతాంగము ప్రజలలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఇప్పటికింకా ఆయకట్టుకు నీరు ఇవ్వకుండా కేవలం కాలువకు మాత్రమే నీరు ఇస్తున్నారు అన్నారు. పిల్ల కాలువలు కూడా ఏర్పాటు చేయలేదు కానీ ఈ నీరును ముందుకు తీసుకుపోవడం అంటే జిల్లా ప్రజలకు అన్యాయం చేయడమే అన్నారు. ఎక్కువగా రాప్తాడు నియోజక వర్గంలో 75 వేల ఎకరాలకు ఆయకట్టు ఉన్న ఉపయోగము లేకపోవడమే గాక కాలువ కింద భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు. వరుస కరువలతో ఇబ్బందులు పడుతున్న రైతులు పంటలు పండక అప్పుల భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ, సహాయ కార్యదర్శి జి శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు బల నగేష్, నియోజకవర్గ కార్యదర్శి ఏ.ధనుంజయ, సిపిఐ నాయ కులు దుర్గాప్రసాద్, రైతు సంఘం నాయకులు వెంకట్రాముడు, ఆంజనేయులు, పి.వెంకట్ రాముడు పాల్గొన్నారు.

బస్సు సర్వీసుల సంఖ్య పెంచండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : కర్ణాటక సరిహద్దులోని రాయదుర్గం నియోజకవర్గం నుంచి ఆర్టీసీ సర్వీసుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆర్టీసీ ఎమ్.డీ, రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం విజయవాడ డీజీపీ క్యాంపు కార్యాలయంలో తిరుమల రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాయదుర్గం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున ఇక్కడి నుండి ఎక్కువ మంది ప్రయాణికులు పక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారని, అయితే గతంలో ఉన్న పలు సర్వీసులను ఇటీవల కాలంలో రద్దు చేసిన కారణంగా చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యా లకు లోనవుతున్నారని ఆ సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని విన్నవించారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆధార్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

పిహెచ్‌సీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భవతులు ప్రతినెల తమ ఆరోగ్య పరిస్థితిని చెక్ చేయించుకోవాలని సూచించారు. వ్యాక్సిన్‌లు వేయించి చిన్న పిల్లల ఆరోగ్యమే కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత ఎమ్మార్వో పుణ్యవతి ఎంపీడీవో సాల్మన్ పాల్గొన్నారు.

యానిమేటర్ జీతాలు స్వాహా

విశాలాంధ్ర-శెట్టూరు : మండలంలో గత ప్రభుత్వంలో పనిచేసిన యానిమేటర్ జీతాలు స్వాహా జరిగినట్లు పాత యానిమేటర్లు సోమవారం ఐకెపి కార్యాలయంలో ఏపిఎం గంగన్నకు పాత యానిమేటర్లు పార్వతి,గీతమ్మ, శివలింగమ్మ, రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మే, జూన్‌లకు సంబంధించిన జీతాలు ఇవ్వలేదని. మంజూరైన డ్రా చేసిన జీతాలు తమకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. దీనికి స్పందించి ఏపీఎం, సీసీలు సంబంధించిన సీసీలు సంతకాలు లేకున్నా కూడా చెక్కులు కొత్త యానిమేటర్లులో డ్రా చేసినట్లు సీసీ లక్ష్మీపతి బాధితులకు తెలిపారు వారితో రికవరీ చేయించి ఇస్తామన్నారు కానీ మండల వ్యాప్తంగా 28 పాత యానిమేటర్లకు రెండు నెలల జీతాలు 4,48,000 సొమ్ము అవకతవతలు జరిగినట్లు పాత యానిమేటర్లు ఆరోపిస్తున్నారు. న్యాయం చేయాలని వారు కోరారు.

సెంట్రల్ యూనివర్సిటీలోని పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే బండారు శ్రావణి

విశాలాంధ్ర-శింగనమల: బుక్కరాయసముద్రం మండలం గ్రామం సమీపంలోని సెంట్రల్ యూనివర్సిటీని ఎమ్మెల్యే శ్రావణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూనివర్సిటీలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విశ్వవిద్యాలయంలో అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం చూపుతామని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు, కూటమి ప్రభుత్వంలో పనులలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు, పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.

మున్సిపల్ కార్మికులందరికీ ఒకటే వేతనం రూ.21వేలు ఇవ్వాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ. 21వేలు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. అనేక సమస్యల నడుమ మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని,గత ప్రభుత్వ హయాంలో జగన్ అనేక హామీలు ఇస్తూ సమ్మె నాటికి అనేక హామీల నెరవేరుస్తానని చెప్పినప్పటికీ ఐదు సంవత్సరాలలో కార్మికులకు ఏమీ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి సుమారు 6 నెలలవుతున్న సమ్మె కాలంలో ఇచ్చిన మినిట్స్‌లో ఉన్న ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదన్నారు. వైసిపి ప్రభుత్వం కార్మికులను విభజించు పాలించు పద్ధతిలో పరిశుధ్య కార్మికులకు 21 వేలు ఒక వేతనం,ఇంజనీర్ కార్మికులకు 15వేలు వేతనం అమలు చేశారన్నారు. పనిచేసే కార్మికులందరికి ఒకటే వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పారిశుద్య కార్మికులకు పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు, ఈఎస్ ఐ,,పిఎఫ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. స్కూల్ స్వీపర్లు వాచ్మెన్‌లను ఫుల్ టైం కంటెంట్ వర్కర్స్‌గా తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న 7 నెలల వేతనాలు విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, నగర కోశాధికారి శివకృష్ణ, జిల్లా నాయకులు నాగేంద్రబాబు, రామాంజనేయులు ,ప్రసాద్, దేవమ్మ, రఫీ,సరస్వతి లక్ష్మీదేవి, సుజాత, రవి, హుసెన్, మాధవ,రాముడు రామాంజనేయులు,వరలక్ష్మి,సమీర్ భాష, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి- గుంతకల్ రహదారి మరమ్మతులు చేపట్టండి..

వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-గుత్తి : గుంతకల్ రోడ్డులో వామపక్షాల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రాందాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్ ప్రసాద్ యాదవ్,సిపిఐ నాయకులు రాజు మాట్లాడుతూ గుంతకల్ రోడ్‌లో గుంతలు పడి వాహన దారులు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతల రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని లేకుంటే ముమ్ముందు అన్ని రాజకీయ నాయకుల పార్టీలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి రామదాసు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజన ప్రసాద్ ,సిపిఐ టౌన్ సెక్రెటరీ రాజు యాదవ్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు, అడవి రాముడు, సిపిఎం నాయకులు మల్లికార్జున,మల్లేష్,పొన్నూరు సాహెబ్, ఓబులేసు పాల్గొన్నారు.

గర్భిణులకుఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-యాడికి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎంఎంఎస్‌ఏ ప్రోగ్రాం లో భాగంగా ఐ రిస్క్ గర్భవతులకు 70 మందికి సోమవారం బిపి, అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో తో పాటు పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ఫ్రైడే గురించి వివరించారు. గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని గర్భవతులలో 12 శాతం హిమోగ్లోబిన్ ఉండవలెనని తెలిపారు. వైద్యులు పరమేష్ పాల్గొన్నారు.

సాంకేతికలో ఏఐ సమాచార భద్రతలో కీలకం..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: సాంకేతికలో ఏఐ సమాచార భద్రతలో కీలకంగా మారనున్నదని గెట్ వే సాఫ్టువేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు సీఈఓ శరవణ ముత్తు పేర్కొన్నారు. సోమవారం మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సైబర్ సెక్యూరిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత సమాచారాన్ని దోపిడీ చేస్తూ.. ఆర్థిక నష్టం వాటిల్లే సైబర్ దాడుల నివారణకు.. ఏఐ ఆధారిత పరిష్కార మార్గాలను చూపుతూ.. సామర్థ్యాలను, సవాలను సాదరంగా.. సురక్షితమైన డిజిటల్ భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి, రిసోర్స్ పర్సన్ ప్రేమ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలి

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-అనంతపురం: రైల్వే సమస్యలపై, రైల్వే మంత్రి ఆఫ్ స్టేట్ వీరన్న సోమన్నని మర్యాదపూర్వకంగా కలిసి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతపురం ఎంపీ తన పార్లమెంట్ పరిధిలో ఉన్న అనేక రైల్వే సమస్యలను వివరించారు. ముఖ్యంగా అనంతపురం, రాయదుర్గం, గుత్తి-హిందూపురం పట్టణాలకు సంబంధించి రైల్వే సమస్యలను తెలియజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని తెలియజేశారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి

సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-యాడికి: సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పెద్దవడుగూరుమండల కేంద్రంలోని గాంధీ విగ్రహము దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని గృహ అవసరాలకు బిగించే స్మార్ట్ మీటర్లు ప్రక్రియను వెంటనే ఆపాలని మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ అవసరాలకు వాడే వినియోగ విద్యుత్ దారులపై అదనపుభారం రూ.7192లు ఏ విధంగా కరెంట్ బిల్లులు కడతారు ఒకసారి పునరాలోచించు కోవాలన్నారు. గత ప్రభుత్వంలో తొమ్మిది సార్లు విద్యుత్తు చార్జీలు పెంచిందని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఈకూటమి ప్రభుత్వం ఆరోజు పేదలకు మేము అధికారంలోకి వస్తే పెంచిన చార్జీలు తగ్గిస్తాము.. భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచమని చెప్పిందన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా గత ప్రభుత్వం విధానాల వల్ల మేము కరెంటు చార్జీలు పెంచుతున్నామని ఈ నెల నుంచి 2026 నవంబర్ వరకు ఈ మొత్తాన్ని చెల్లించాలని యూనిట్ కు92, పైసలువరకు భారం పడుతుందన్నారు. ఇప్పటికే పేద ప్రజలు కరెంటు బిల్లులు కట్టలేక అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీలని ప్రభుత్వం భరించాలన్నారు. గృహలకు స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కూడా ఆపాలన్నారు. లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్, పెద్దవడుగూరు శాఖ కార్యదర్శి రంగనాయకులు, ఏఐటీయుసి నాయకులు హుస్సేన్ పీరా,సుధాకరగౌడ్ ఓం నారాయణ, నారాయణస్వామి నాగేంద్ర శ్రీనివాసరెడ్డి, ఆది రంగారెడ్డి శేష గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గద్దెనెక్కగానే మరోమాట..

విశాలాంధ్ర-పామిడి : పామిడి ట్రాన్స్‌ఫోర్సు కార్యాలయం వద్ద వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం రైతు కూలి సంఘం ప్రజా సంఘాలు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డిని చార్జీలు తగ్గించాలని ప్రధానంగా డిమాండ్ చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడని అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయి ఆరు నెలలు లోపే రెండు దపాలుగా పెంచి వినియోగదారులపై భారం మోపడం దారుణం అన్నారు. పట్టణ ప్రాంతంలో స్మార్ట్ మీటర్లు వెంటనే నిలిపివేయాలన్నారు. వినతిపత్రాన్ని మండల విద్యుత్ శాఖ అధికారికి అందజేశారు. నాయకులు కే రహీం అని రెడ్డి, గర్జన, దస్తగిరి నాగరాజు, చౌడప్ప, మల్లేష్, రాముడు, ముత్యాలు, ఇమాంసాహెబ్, బెస్త సుబ్రమణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బి.నాగేంద్రకు మంత్రి సీటు కేటాయించాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బళ్లారి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎంపికైన ఎమ్మెల్యే బి.నాగేంద్రను కేబినెట్‌లోకి తీసుకోవాలని కర్ణాటక కాంగ్రెస్ యువనేత చాగనూర్ రామకృష్ణ సోమవారం పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సొండూరు ఉప ఎన్నికలో అన్నపూర్ణమ్మ తుకారాం విజయానికి నాగేంద్ర ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే బి.నాగేంద్రకు మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తే రానున్న తాలూకా పంచాయతీ, జిల్లా పంచాయతీ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత ప్రాధాన్యం ఏర్పడుతుందని తెలిపారు. బళ్లారి మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సారథ్యం వహించడం.. ఎమ్మెల్యే బి. నాగేంద్ర గ్రేటర్ సంఘటిత పోరాట శక్తి బళ్లారి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయంలో పాత్ర పోషించిందన్నారు. అందువల్ల, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. కెపిసిసి అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 రిజర్వ్‌డ్ స్థానాల్లో 14 స్థానాల్లో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారన్నారు. 2 షెడ్యూల్డ్ కులాల లోక్‌సభ రిజర్వేషన్లలో 02 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారన్నారు. సాధారణ నియోజకవర్గంలో కుమారి ప్రియాంక జారకిహెూళి కూడా కాంగ్రెస్‌కు చెందిన వారని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో మొత్తం 15 మంది వాల్మీకి ఎమ్మెల్యేలు, ముగ్గురు లోక్‌సభ సభ్యులు ఉన్నారన్నారు. కాబట్టి వాల్మీకి/నాయక సామాజికవర్గాన్ని దృష్టిలో ఉంచుకుని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బి.నాగేంద్రకు మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 10, డిసెంబర్ 2024

ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం కదిరి గణేష్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాల అశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చించాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించు కోవాలన్నారు. అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్టిక్ కోర్టులో అదానిపై అవినీతి కేసు నమోదు అయిందన్నారు. విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ నాలుగు రాష్ట్రాలలో దాదాపు రూ.2100 కోట్ల ముడుపులు ఇచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. అత్యధిక భాగం రూ. 1750కోట్ల ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వం హయాంలో ముడుపులుగా ముట్ట చెప్పినట్లు తెలుస్తుందన్నారు.ఫలితంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలపై రూ.1,10కోట్ల మేర విద్యుత్ చార్జీల భారం పడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అదాని అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, గత ప్రభుత్వ హయాంలో అదాని చేసుకున్న అన్ని ఒప్పందాలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం అదానిని అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జయలక్ష్మి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కాటమయ్య,సిపిఐ మండల కార్యదర్శులు చలపతి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 77న వెంటనే రద్దు చేయాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జీవో నెంబర్ 77ని వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టరేట్‌లో కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని,తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు నాలుగు క్వార్టర్లుగా డబ్బులు జమ చేసేవారని, గత సంవత్సరం విద్యార్థులకు కేవలం క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యిందని, మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారని, దానిలో ఒక క్వాటర్ ఫీజులు రూ.708 కోట్లు విడుదల చేశారన్నారు. మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు రూ.2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాలేదని, అయితే విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం సతాయిస్తున్నదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రేపు నెల నుంచి డిగ్రీ ఇంజనీరింగ్ పరీక్షలు మొదలవుతున్నాయి వాటికి గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తాను విద్యార్థుల చదువు భవిష్యత్తు అంతా నాదే అని చెప్పిన జగన్ దాదాపు ఐదేళ్లలో 3500 కోట్లు విద్యార్థుల సొమ్ము ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులు వారి సమస్యను గుర్తించి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్‌మెంట్‌కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు అరుణ్ రెడ్డి, సాయి గౌతం, నాయకులు చరణ్, వేధవర్ధన్ పాల్గొన్నారు.

ఇరిగేపల్లి సచివాలయంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-అగళి: మండలంలోని ఇరిగేపల్లి గ్రామ సచివాలయంలో ప్రభుత్వం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఆధార్ కేంద్రం లేక మండల ప్రజలు చాలా రోజులనుంచి ఆధార్‌లో మార్పులు చేర్పుల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఇరిగేపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో ఆధార్ కార్డు కేంద్రాన్ని ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని యువ నాయకుడు మంజు చరణ్ కోరారు.

నాటు సారా విక్రేతలు అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి: మండల పరిధిలోని బాలప్పగారి పల్లి తండాలో దాడులు నిర్వహించి బుక్య గోపాల్ నాయక్, బాలాజీ నాయక్ ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ వీరారెడ్డి తెలిపారు. జిల్లా ఉన్న అధికారుల ఆదేశాల మేరకు సోమవారం దాడులు నిర్వహించి నిందితుల నుంచి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి అతడికి 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించారని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ శ్రీధర్, సిబ్బంది భీమ లింగారెడ్డి, భాష, వెంకటరామిరెడ్డి, రమణ నాయక్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యం..



విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు అన్నారు. సోమవారం బత్తలపల్లి మండలంలోని దంపెట్ల గ్రామంలో సిసి రోడ్ల భూమిపూజ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరు నెలలుగా కృషి చేస్తున్నారని, ఇప్పటికే ఏపీవ్యాప్తంగా నిధులు కూడా విడుదల చేశారని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభించనున్నాయని వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులను పూర్తిగా తొలగించవచ్చునని తెలిపారు. రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ముదిగుబ్బ మండలం ఏపీ పల్లి తండాలో గ్రీవెన్స్ డే లో పాల్గొని, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం మంత్రి ఆదేశాల మేరకు యోగివేమన రిజర్వాయువును సందర్శించారు. అనంతరం ముదిగుబ్బ మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అక్కడి హాస్టల్ వార్డన్లకు సూచించారు.

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యం : డీఐఈఓ

విశాలాంధ్ర-ధర్మవరం : ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణత శాతం పెంచడమే సంకల్ప–2025 లక్ష్యమని డీఐఈఓ రఘునాథరెడ్డి అన్నారు సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ ఏడెడ్ జూనియర్ కళాశాలలో చదువులో వెనుకబడిన వారిని మూడు విభాగాలుగా విభజించి వారి కోసం అధ్యాపకులను నియమించామన్నారు. ఈనెల 2వ తేదీ నుంచి ఫిబ్రవరి చివరి వరకు మొత్తం 22 కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ 3,872 మంది, రెండో ఏడాది ఇంటర్మీడియట్ 3,063 విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను ఏ, బి, సి గ్రూపులుగా విడదీసి ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రత్యేకంగా టైం టేబుల్ ఏర్పాటు చేసి ఉత్తీర్ణత శాతం పెంచడానికి అధ్యాపకులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు.

11 నుంచి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఈనెల 11, 12, 16, 17 తేదీల్లో శిక్షణా తరగతులను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, మండల స్థాయి అధికారులకు బ్యాచులుగా రెండు రోజులు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. మొదటి బ్యాచ్ గా 11 వ తేదీ, 12వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఉంటుందని, మండల సాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్ 1 నుండి 5 వరకు డిజిటల్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొనాలని తెలిపారు. రెండవ బ్యాచ్ ఈనెల 16వ తేదీ 17వ తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఉంటుందని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అగ్రికల్చర్/హార్టికల్చర్/సెరికల్చర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, సర్వే అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొనాలని తెలిపారు. సభ్యులందరూ ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ లింకు ఉన్న మొబైల్ వెంట తీసుకొని రావాలని తెలిపారు. శిక్షణకు హాజరగు సభ్యులందరికీ భోజన వసతి కల్పిస్తామని చెప్పారు.

మాజీ మంత్రి రామ చంద్రారెడ్డికి నివాళులర్పించిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: మాజీ మంత్రి, మాజీ ఎంపీ యస్ రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం కొండం పల్లి ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలు రామచంద్రరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం సవిత మాట్లాడుతూ ఎన్టీ రామారావు 14 శాఖలకు మంత్రిగా ఎంపీగా పని చేసిన రామచంద్రరెడ్డి పెనుకొండ, నియోజకవర్గం హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర రావు, మాధవ నాయుడు, అస్వర్త నారాయణ, కన్వీనర్లు సిద్దయ్య, శ్రీరాములు, కౌన్సిలర్లు హనుమంతు, నాయకులు త్రివేంద్ర, ప్రసాద్, అస్లాం, షౌకత్,దాదు, శ్రీదేవి,సోము,గోపాల్, సాయి రమేష్ పాల్గొన్నారు.

గ్రామైక్య సంఘం అధ్యక్షురాలి ఎన్నిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో ఐకెపి వెలుగు కార్యాలయంలో సోమవారం కొందరు టిడిపి నాయకులు ఐకెపి ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి సంతకాలు పెట్టించుకుని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించకుండా గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా రాధాను గుట్టుచప్పుడు కాకుండా ఎంపిక చేశారు. గతంలో పలుమార్లు ఈ ఎన్నికలకు నాగమణి ఆమెతోపాటు కొందరు మహిళా సంఘం సభ్యులు పోటీపడి అడ్డుకున్నారు దీనితో వాయిదా పడుతూ వస్తున్నది. ఈ ఎన్నిక నాగమణికి మహిళా సంఘాల సభ్యులకు తెలియడంతో వారు ఐకెపి కార్యాలయం వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సిఐ ఇంధర, పోలీసులు తరలివచ్చి ఆమెని అడ్డుకొని పంపించి వేశారు. ఉన్నతాధికా రులు మహిళా సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి అధ్యక్షురాలిని ఎన్నుకోవాలని కోరారు.

ఏబి పల్లి తండాలో గ్రీవెన్స్ డే..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని అడవి బ్రాహ్మణ పల్లి తాండలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్‌బాబు ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమరి ఆదినారాయణ యాదవ్ తెదేపా మండల కన్వీనర్ కర్ణం ప్రభాకర్ హాజరవ్వగా గ్రామ పంచాయతీలోని ప్రజలు పలు సమస్యలను అర్జీల రూపంలో ఇవ్వగా త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని ఎంపీపీ తెలిపారు. అనంతరం యోగి వేమన జలాశయాన్ని పరిశీలించారు. ముదిగుబ్బ మండల కన్వీనర్ ప్రభాకర్, కోట్ల బాబీ, గ్రామ సర్పంచ్ కుల్లాయప్ప నాయక్, పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అనర్థదాయకం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని ఎస్.రాయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ అలాగే ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడిబండ ప్రాజెక్ట్ మహిళా శిశు సంక్షేమ పథకం అధికారిణి శాంత లక్ష్మి మాట్లాడుతూ గుడిబండ మండలాన్ని బాల్యవివాహాలు లేని మండలంగా చేసేందుకు ప్రతిఒక్కరూ నడుంబిగించాలన్నారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్లు 1098,100లకు సమాచారం అందించాలన్నారు. ఆర్‌డిటి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, హెచ్‌ఎం రామమూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, పాల్గొన్నారు.

యాచకులకు రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, అంబేద్కర్ సర్కిల్, దర్గా వద్ద ఆరుబయట చలిలో నిద్రిస్తున్న యాచకులకు, బీదలకు మతి స్థిమితం లేని 9 మందికి పెనుకొండ సమితి కన్వీనర్ శంకర, ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కృష్ణ, సేవాదళ సభ్యులు, వెంకటేశ్వర రావు, వెంకటేశులు, నిడి మామిడిరెడ్డి సోమవారం రగ్గులు అందజేశారు. సేవలో పాల్గొన్నవారికి భగవాన్ బాబా అనుగ్రహ ఆశీస్సులు నిండుగా కలగాలని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

పాపాగ్ని నదిలో మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: పెడబల్లి గ్రామం వద్ద గల పాపాగ్ని నదిలో మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై వలి బాషా తెలిపారు. సోమవారం చేపల వేటకు వెళ్లిన వారు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వెళ్లి మృతుని వివరాల కోసం ఆరా తీయగా గాండ్లపెంట మండలం కురుమామిడి పంచాయతీ గుట్టకిందపల్లి గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డిగా గుర్తించారు. మృతునికి మతిస్థిమితం సరిగా లేనందున ఊరూరూ తిరిగేవాడని బంధువులు తెలిపారని, కాలినడకన నది దాటుతుండగా ప్రమాదవశాత్తు మరణించి ఉండవచ్చని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ...

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప మాలధారుల పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప గుట్టపై వున్నస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అయ్యప్ప మూల విరాట్‌ను పురవీధుల్లో అయ్యప్ప శరణుఘోషల మధ్య ఊరేగింపు చేశారు.

మా సమస్యలు పరిష్కరించండి సారూ..

ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-కదిరి : మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. సోమవారం మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులు ఆదివారం అర్ధరాత్రి నుండి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.టెక్నికల్ కార్మికులకు రూ 29,200, నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 ఇవ్వాలన్నారు.15సంవత్సరాలు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలని, జాతీయ రాష్ట్ర పండుగలకు 72రోజులను సెలవులుగా ప్రకటించాలన్నారు.

విధి నిర్వహణలో చనిపోతే రూ.10 లక్షలు, అంగవైకల్యం చెందిన వారికి ఐదు లక్షలతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీనియారిటీ ప్రకారం జీతాలు చెల్లిస్తూ హెచ్ ఆర్ పాలసీ అమలు చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంగాద్రి, ఆసిఫ్, వెంకట్ స్వామి, అశోక్ రామాంజి నాయక్,మహేష్, ఇమ్రాన్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

ఏఐటీయూసీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి నందు ఏఐటియుసి శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం సాయికుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చౌళూరు సిఐ. రవికుమార్, పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సురేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 19వ తేదీన విజయవాడ నందు, ప్రభుత్వ హస్పిటల్ నందు పనిచేసే శానిటేషన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ ఈనెల 19వ తేదీన జరుపుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు హిందూపురం నుండి శానిటేషన్ వర్కర్స్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, నెల నెలా క్రమం తప్పకుండా సక్రమంగా జీతాలు అందించాలని డిమాండ్ చేశారు చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా సాయికుమార్, కార్యదర్శిగా జాఫర్, కోశాధికారిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా అమర్, నరసింహప్ప, సహాయ కార్యదర్శిలుగా శాంతమ్మ, గంగాధర్, కమిటీ సభ్యులుగా తరుణ్, గంగా, గీత పద్మావతి ఎన్నుకున్నారు.

ధర్మవరంలో రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మేడాపురం రహదారిలో వ్యవసాయ తోట వద్ద ఒక షెడ్డులో స్టాక్ చేసిన 200 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు తెలిపారు. రేషన్ బియ్యాన్ని శ్రీనివాస్ నాయక్ అనే అతను నిల్వ ఉంచినట్లు పోలీసులు తెలిపారు. డిప్యూటీ ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎమ్మార్వో సురేష్ బాబులు రేషన్ బియ్యాన్ని మార్కెట్ యార్డ్‌కు తరలించారు. వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పిచ్చికుక్క స్వైవిహారం ఏడుగురికి కాట్లు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల కేంద్రంలో సోమవారం ఓ పిచ్చుకుక్క స్వైర విహారం చేసింది. బస్టాండ్ ప్రాంతంలో ఏడుగురిని కరిచింది. యువకులు ఆ పిచ్చి కుక్కను వెంటాడి చెరువుతోటి ప్రాంతంలో కొట్టి తరిమేశారు. అనంతరం పిచ్చికుక్క కాటుకు గురైన వారికి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటి రేబీస్ టీకాలు వేయించుకున్నారు. వీధి కుక్కలపై పశువైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు.

జిఎం శేఖర్ ఆధ్వర్యంలో బీజేపీలోకి చేరికలు

విశాలాంధ్ర-గోరంట్ల: బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం ఖాజాపురం గ్రామానికి చెందిన గొల్ల కిష్టప్ప, ఆయన సతీమణి జి.కృష్ణమ్మ, జి.గంగరత్నమ్మ, జి.కిరణ్, శ్రీకృష్ణప్ప, గోరంట్ల పట్టణానికి చెందిన వి.నారాయణస్వామి, షేక్ ఖాయుమ్, షేక్ మహ్మద్ తదితరులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ పార్టీ కండువాలు వేసి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, భజంత్రీశంకర్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, ఒడిసి మండల హరీష్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక బాలుల వసతి గృహంలో హాస్టల్ విద్యార్థులకు హాస్టల్ వార్డెన్, తెలుగుదేశం నాయకులు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. బాగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ తెలుగుదేశం మండల కన్వీనర్ ముబారక్, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, రామ్మోహన, రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం...

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, ఎస్సై మున్నీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి కానీ మనసుకు కాదన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా చేసుకుని ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీదేవి నందీశప్ప తిప్పారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మీదేవి, ఎలక్ట్రికల్ పాపన్న మండల సమైక్య కార్యదర్శి అంజనమ్మ, రామంజి, చామలపల్లి ఆంజనేయులు వికలాంగులు వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

14న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

జడ్జిలు.. గీతావాణి, రమ్య సాయి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం కోర్టులో ఈనెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పే తుది తీర్పు అవుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రాజీకు కాబడే కేసులు మాత్రమే పరిష్కరించబడతాయని తెలిపారు. ఇటీవలే కోర్టు డివిజన్ పరిధిలోని పోలీసులతో సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించి, అధిక సంఖ్యలో కేసులు నమోదు అయ్యేవిధంగా కృషి చేయాలని తెలపడం జరిగిందన్నారు. భరణం కేసులు, చెక్ బౌన్సు, భార్యాభర్తల కేసులు తదితర కేసులు ఈ లోక్ అదాలత్లో పరిష్కరించబడుతాయని తెలిపారు. కావున న్యాయవాదులు, పోలీసులు సమన్వయంతో ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ, విజయవంతం చేయాలని తెలిపారు.

అబ్బురపరిచిన కళా ఉత్సవ పోటీలు

విశాలాంధ్ర-బుక్కపట్నం : స్థానిక డైట్ కళాశాల నందు నిర్వహించిన కళా ఉత్సవ పోటీలు అబ్బుర పరిచాయి. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఈ పోటీలు ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుంచి పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విద్యార్థుల శాస్త్రీయ, జానపద నృత్యాలు అబ్బురపరచగా, మరి కొంతమంది విద్యార్థులు సందేశాలతో కూడిన నృత్య నాటకాలు, సంగీతం, డాన్స్ తదితర వాటిలో తమ అత్యుత్తమ ప్రతిభను కనపర్చి తమకు తామే సాటి అన్ని నిరూపించుకొని, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు శాస్త్రీయ కలలపై మక్కువ చూపి రాణించాలని తెలిపారు. ఎన్నికైన విద్యార్థులు రాప్తాడు పాఠశాల నుంచి డి.కీర్తన, అకిరానందన్, భవిష్ కుమార్, రాయదుర్గం గర్ల్స్ హైస్కూల్ నుంచి సాయి శ్రీ దీప్తి, బుక్కరాయసముద్రం నుంచిగంగమ్మ, శ్వేత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు మూమెంట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, అధ్యాపక సిబ్బంది పీడీ రామకృష్ణ, గోవిందరాజులు, శ్రీనివాసులు రాధిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించండి

విశాలాంధ్ర-రొళ్ల : స్థానిక మారుతీ నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బాలాజీ రూరల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సోమవారం ఎంఈఓ శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. అనంతరం ఇటీవల విద్యార్థులకు అందజేసిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకం రిజిస్టర్లను పరిశీలించారు మధ్యాహ్న భోజనం నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యా బోధన అందించాలని మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాలాజి ప్రైవేట్ పాఠశాల ఏఓ శశికుమార్ ప్రధానోపాధ్యాయులు శృతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. అతిథిగా హాజరైన స్టూడెంట్ కౌన్సిలర్ ఎలీషా మాట్లాడుతూ నేటితరం విద్యార్థి అనవసరమైన విషయాలను ఎక్కువగా ఆలోచిస్తూ, వారి ఉజ్వల భవిష్య త్తును పట్టించుకోకుండా పతనంవైపు నడిపించేలా చేసుకుం టున్నారని, ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మాయలో పడకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మేరీ ఇందుమతి బృందం, కళాశాల ఏవో రమేష్, పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు చౌడప్ప, దేవరకొండ రమేష్ కునుతురు గోపాల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డీఏఓ కతిజున్ కుబ్రకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి అంబేద్కర్ పేరుపై వీలైతే ప్రభుత్వ స్థలమును కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జల బోమ్మన్న ,సాకే వెంకటేష్, రామాంజనేయులు, మల్లెల పెద్దన్న, పోతల కుల్లాయప్ప, ఆంజనేయులు, నాగార్జున పాల్గొన్నారు.

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి పోస్ట్ ఆఫీస్‌లో ఈనెల 11,12వ తేదీలలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన చేయడం జరుగుతుందని, ఇటీవలే ఇన్సూరెన్స్ మేళాపై ర్యాలీని కూడా నిర్వహించామని హిందూపూర్ పోస్టల్ సూపర్డెంట్ విజయ్‌కుమార్, ధర్మవరం పోస్ట్మాస్టర్ వేదాంతులు తెలిపారు. ఈ పాలసీని 19 సంవత్సరాల నుంచి 55 ఏళ్ల వయసు ఉన్నవారు పొందవచ్చునని తెలిపారు. ఈ పాలసీ వల్ల రూ.20వేల నుంచి రూ.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ పొందే అవకాశం ఉందని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 10, డిసెంబర్ 2024

పరిష్కార వేదిక పిటీషన్లకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపండి : ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపాలని అనంతపురం ఎస్పీపి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సోమవారం అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 110 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాల ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఎస్పీ సి.ఐలు ధరణీకిశోర్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని మన టీడీపీ యాప్ ద్వారా తిప్పికొట్టండి

-ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

విశాలాంధ్ర-రాప్తాడు : కూటమి ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మన టీడీపీ యాప్‌లో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వారిలో 14మంది క్రియాశీలక సభ్యుల సేవలను ఆ పార్టీ గుర్తించి టీడీపీ అధిష్టానం ప్రశంసాపత్రాలు పంపగా వారందర్నీ అనంత పురం క్యాంప్ కార్యాలయంలో సోమవారం అందజేసి అభినందించారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రతి పక్షాలపై పెట్టిన అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యా లను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారని ఎమ్మెల్యే అన్నారు. టీడీపీకి, ప్రజలకు వారధిగా నిలిచే మన టీడీపీ యాప్‌ను వీరంతా వినియోగించి ప్రజలను సోషల్ మీడియా పోస్టులతో చైతన్యవంతులని చేసి గెలిపించారన్నారు. అయితే ఇప్పటి వరకు మీరు చేసిన సేవల కంటే.. ఇక నుంచి చేయాల్సిందే ఎక్కువ ఉందన్నారు. కూటమి పార్టీలను విడగొట్టాలని నిత్యం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని.. వాటిని మనం తిప్పికొట్టాలన్నారు. యాప్ సభ్యుల రిజిస్ట్రేషన్లని పెంచడంలో చొరవచూపాల న్నారు. రాష్ట్రపార్టీ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఆలకుంట వెంకటనారాయణ, మంజు, కొమలపాటి శశాంక్ తక్కెళ్ల చంద్రబాబు, డి.వెంకటేశు, నీరుగంటి హేమాద్రి, రాఘవేంద్ర నాయుడు, గంతి శ్రీనివాసులు, బీరే విజయ, శీలం ఫణీంద్ర, వరిమడుగు మోహన్, ఉపేంద్ర చౌదరి, సాకే గోపాల్, బత్తల చెన్నయ్య ఉన్నారు.

ఆరు నెలల్లోనే ఏపీ అభివృద్ధిలో సీఎంగా చంద్రబాబు మార్క్

విశాలాంధ్ర-రాప్తాడు: ఆరు నెలల్లోనే ఏపీలో సీఎం చంద్రబాబు మార్క్ అభివృద్ధి కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో రూ.36.50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సి.సి.రోడ్లను సోమవారం టీడీపీ నాయకులు, అధికారులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

సిఎం హామీల అమలు పనులు చాలా వేగవంతంగా చేపట్టాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: బొమ్మనహల్ మండలం నేమకల్లు ప్రజావేదికలో ముఖ్యమంత్రి ప్రకటించిన హామీల అమలు పనులు చాలా వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నవంబర్ 30వ తేదీన నేమకల్లు గ్రామంలో నిర్వహించిన ప్రజావేదికలో ఋఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీల అమలుపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేమకల్లు సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి 27 రకాల హామీలను ప్రకటించడం జరిగిందని, ఆయా అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించడం, జిల్లాస్థాయిలో జరగాల్సినవి వాటికి సంబంధించి మంజూరులు తీసుకోవడం వెంటనే చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నేమకల్లు గ్రామంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పర్యటించి ఆయా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత వేగవంతంగా గ్రామంలో పనులు జరగాలని, ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఆర్డిఎ పిడి ఈశ్వరయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ మండలానికి సామాజిక తనిఖీ బృందం

విశాలాంధ్ర-పెనుకొండ: ఉపాధి హామీ పథకం మండలం నందు 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి నిధులతో జరిగిన కూలీలు, మేటిరియల్స్ ఎంసీసీ , డీసీసీ పరిధిలో 38235795 వేతనాల రూపంలో, రూ.22032927 లను మేటిరియల్ రూపంలో మొత్తం రూ.60268722లను ఖర్చు పెట్టడం జరిగింది. వీటిపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు 12 మంది డిఆర్పీలు స్టేట్ రిసోర్స్ పర్సన్ తిరుమలేసు, సామాజిక తనిఖీ నిర్వహింహడానికి 6వ తేదీన మండల పరిషత్ కార్యాలయం విచ్చేశారు, అన్ని పనులకు సంబంధించి 6.02.కోట్లకు సంబంధించి అన్ని పంచాయితీల రికార్డులను ఫైల్స్‌ను, అలాగే పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలోని ఎర్ర పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కితమత్ ఏ కల్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా భక్తుడు రాంప్రసాద్ పంపిణీ చేశారు. 50 మంది విద్యార్థులకు పలకలు రైటింగ్ ప్యాడ్స్ నోట్ పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో రవికుమార్, షామీర్, జావిద్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

నేడు చిగతుర్పి చెరువు వేలం ..

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని చిగతుర్పి గ్రామ చెరువులో చేపల పెంపకానికి నేడు మంగళవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి అజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ శివరుద్రమ్మ, ఈఓఆర్డి నాగరాజునాయక్ ఆధ్వర్యంలో చిగతుర్పి చెరువులో చేపల పెంపకానిక వేలంపాట ఉంటుందని, రూ.5 వేలు ధరావత్తు చెల్లించి వేలాల్లో పాల్గొనాలన్నారు. పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని తెలిపారు.

ఎస్సైను సన్మానించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర- గుడిబండ: గుడిబండ పోలీస్‌స్టేషన్లో సబ్ ఇన్ స్పెక్టర్‌గా పదవి బాధ్య తలు చేపట్టిన రాజా కుళ్ళాయ ప్పను మాజీ ఎంపిపి సన్నీ రప్ప, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, క్రిష్టప్ప, ప్రకాష్, నజీర్, రాజేంద్రలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా మండలంలో పరిస్థితులపై చర్చించారు. అలాగే శాంతిభద్రతల తాము సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రవిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన శాఖ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-యాడికి: పుప్పాల గ్రామంలో ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి సోమవారం ఉద్యాన శాఖ పథకాలపై ఎస్సీ ఎస్టీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అరటి మామిడి , బత్తాయి,దానిమ్మ జామ , అల్లనేరడు, సీతాఫలం, ఇతర కూరగాయలు వాటికి సంబంధించిన పథకాల గురించి ఎస్సీ ఎస్టీ రైతులకు వివరించారు. ప్యాక్ హౌస్ ఫారం ఫండ్ ఆర్. కె.వి.వై, ఎం.ఐ.డి.హెచ్, స్టేట్ ప్లాన్ అలాగే, హెూండా స్ప్రేయర్స్, ట్రాక్టర్ మౌంటెడ్స్ప్రేయర్స్. వంటివి పథకాల గురించి వివరించారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. వి.ఏ.ఏ త్రిపుర పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం సోమవారం మండలంలోని కొర్రపాడు గ్రామంలో జరిగింది. మెడికల్ ఆఫీసర్ ఇందిరా ప్రియదర్శిని గర్భవతులకు పరీక్షించారు. ప్రతి గర్భవతికి బీపీ, రక్తపరీక్ష, ఎత్తు, బరువు పరీక్షల్ని సిబ్బంది నిర్వహించారు. రక్తహీనతతో ఉన్న గర్భవతులకు ఐరన్ మాత్రలు ఇచ్చారు. అవసరమైన వారికి స్కానింగ్ పరీక్ష నిమిత్తం అనంతపురంలోని సర్వజన ఆస్పత్రికి రిఫర్ చేశారు. గర్భవతులకు ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలను ,కాల్షియం మాత్రలను అందజేశారు. ప్రతినెల 9వ తేదీన కొర్రపాడులో ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సిహెచ్ఓ మోహన్ బాబు, సూపర్వైజర్ శ్రీదేవి, స్టాఫ్ నర్స్ శ్యామల పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం సురక్షితమని మండలంలోని శ్రీధర ఘట్ట వైద్యాధికారి డాక్టర్ కుమార్ రాజు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధాన మంత్రి మాతృత్వ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారాన్ని తీసుకోవా లన్నారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు వినియోగించాలని ప్రతినెల పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య సిబ్బంది శివప్రసాద్, విజయభారతి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : భూ సమస్యలు పరిష్కారం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు బొమ్మనహాళ్ తహాశీల్దార్ మునివేలు అన్నారు. సోమవారం మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహిం చారు. ప్రజల నుండి 12 అర్జీలు వచ్చినట్లు తహాశీల్దార్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యలపై తక్షణమే పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో సర్వేయర్ రవితేజ, విఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

పాడి అవులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-రాప్తాడు: పాడి ఆవులలో 90% కచ్చితత్వంతో దూడల పుట్టుక కోసం లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణకు మంచి ఎన్నిక పశువులను పరీక్షించామని పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ సుధాకర్ అన్నారు. మండలంలోని యర్రగుంట గ్రామంలో సోమవారం వెటర్నరీ డాక్టర్ ఏడీ డాక్టర్ ప్రకాష్, రాప్తాడు డాక్టర్ సోమేశ్వరి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ రూ.500 చెల్లిస్తే పెయ్య దూడలను పొందే సూదులను ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. అదేవిధంగా రెండు సూదులు వేసినా గర్భం దాల్చకపోతే రూ.500, పొరపాటున కుర్ర దూడ పడితే రూ.250 వాపస్ ఇస్తామన్నారు. చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానివి లాంటి 44పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వాటికి నట్టల నివారణ మందులు తాపారు. కార్యక్రమంలో వీఏఎస్ తిమ్మారెడ్డి, ఏహెచ్ఏలు సురేష్, దివ్యశ్రీ, నల్లప్ప, గోపాలమిత్రలు, తదితరులు హాజరయ్యారు.

డ్రైవర్ రాఘవ కుటుంబాన్ని పరామర్శించిన రజక రాష్ట్ర కార్యదర్శి సి.లింగమయ్య

విశాలాంధ్ర- నార్పల : మండల కేంద్రంలోని రామస్వామి గుడి వీధికి చెందిన రాఘవ శనివారం రాత్రి నుంచి కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులను రజక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లింగమయ్య సోమవారం వారి కుటుం బానికి పరామర్శించారు. ఈ సందర్భంగా రజక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ రాఘవ శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో కొందరు బెదిరించడంతో రాఘవ ఇంటి నుంచి వెళ్లిపోయాడని, ఇంతవరకు ఆచూకీ దొరకలేదన్నారు. భార్య రాఘవ ఇద్దరు పిల్లలు వాళ్ల గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అల్లాడిపోతు న్నారన్నారు. దౌర్జనపరులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివిహరి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సి.నాగప్ప, జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణప్ప, నార్పల గౌరవాధ్యక్షులు పెద్ద బయన్న, చిన్న బయన్న సిపిఐ మండల కార్యదర్శి గంగాధర సీపీఐ నాయకులు సుధాకర్, నాగరాజు, వ్యకాసం నాయకులు సూరి, పెద్ద పెద్దన్న పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఉరవకొండలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బ్యాల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు, విట్టల్ రుక్మిణి ఆశ్రమంలోనే వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించామని ప్రసాద్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బాస్, రమేష్, సుధాకర్, సాహెబ్,హమ్మర్, ఓబులేసు, రాముడు, చంద్ర పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోండి



విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ 42వ జాతీయ రహదారిలో గ్రీన్ ల్యాండ్ హెూటల్ సమీపంలో సర్వే నంబర్ 541 నందు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు వెంటనే ఈ అక్రమ నిర్మాణాలను ఆపాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కటకం ఆంజనేయులు, డొనేకల్లు వీరేష్ బాబు, తొండం విజయ్ కుమార్ తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్ ..

విశాలాంధ్ర-గుడిబండ : మండలం పరిధిలోని జంబులబండ గ్రామ శివార్లలో పేకాట స్థావరాలు ఏర్పరచుకొని పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో ఎస్సై రాజా కుల్లాయప్ప పేకాట స్థావరం పై దాడి నిర్వహించి ముగ్గురిని అదుపులో తీసుకొని వారి నుండి 7150 రూపాయలను స్వాధీనం చేసుకుని జయరాం,రామప్ప,శివన్న,లపై కేసు, నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

ఎమ్మార్వో బ్రహ్మయ్య, ఎస్సై శరత్ చంద్ర

విశాలాంధ్ర-శింగనమల : సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త గోడపత్రిక లను జెబిపి జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామావత్ చందు నాయక్, తహసీల్దార్ బ్రహ్మ య్య, ఎస్సై శరత్ చంద్రల ఆధ్వ ర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం జెబిపి జిల్లా యూత్ ప్రెసిడెంట్ రమావత్ చందు నాయక్ మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో సైబర్ నేరాలు అధికమవుతున్నా యని. ప్రజలు జాగ్రత్త పడాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామావత్ చందు నాయక్ విజ్ఞప్తి చేశారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా గిరిజన కమిటీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలతో తస్మాత్ జాగ్రత్త వాల్ పోస్టులను విడుదల చేశామన్నారు. శింగనమల ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు. ఎవరు కూడా సైబర్ నేరగాల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం గిరిజన యువ నాయకుడు సభావత్ గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వన్నేదొడ్డిలో వేరుశనగ పంట పరిశీలన

విశాలాంధ్ర-గుత్తి: మండల పరిధిలో వన్నేదొడ్డి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఈ- క్రాప్ బుకింగ్ ప్రక్రియనకు మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహమ్మద్ ప్రారంభించారు. గ్రామ రైతులు రాముడు, నాగార్జున టమోటా, వేరుశెనగ పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఈ నెల 15 లోపల ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. రబీ సీజన్లో పంటలు పండించిన ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా చేసుకోవలసిందిగా కోరారు. అనంతరం వ్యవసాయ సిబ్బంది ఏర్రగుడి బ్రాహ్మణపల్లి, ఈశ్వరపల్లి, పూలకుంట్ల రైతులతో కలసి ఇన్సూరెన్స్ ఈ క్రాప్ బుకింగ్ గురించి తెలిపారు. రైతులు వీహెచ్ఏ మౌనిక, వీఎస్ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ సీనియర్ అనంత వెంకట్రామిరెడ్డి...

విశాలాంధ్ర-కణేకల్లు : కణేకల్‌లోని వైసీపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి తమ్ముడు కుమార్తె రిసెప్షన్ వివాహ వేడుకల్లో పాల్గొన్నా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టుగోవింద రెడ్డి, విశ్వనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మంత్రికి సవితకు వినతి

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం మంత్రి సవితమ్మకు టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ నాయకులు బాలకృష్ణ నాయుడు, సాకే నాగేంద్ర, ఆర్టీడీ వెట్ డాక్టర్ వన్నప్ప, ఉత్తన్న, శివ నాయక్ పాల్గొన్నారు.

నూతన సిఐని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరిం చిన మహానంది ని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ నాయ కులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాలను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, చెన్నప్ప, వెంకటేశులు, మారెన్న, వీరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ తహసీల్దార్‌గా దేవేంద్ర నాయక్

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల ఇంచార్జ్ తహసీల్దార్‌గా దేవేంద్ర నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. తహసీల్దార్ నరేంద్రకుమార్ అనా రోగ్య సమస్యలతో దీర్ఘకాలిక సెలవుపై ఉండటంతో ఉన్నతాధికారులు డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌ను మండల ఇంచార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక భూసమస్యలు ఎదుర్కొంటున్న రైతులు గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో అర్జీలు ఇవ్వాలని కోరారు. మంగళవారం మర్రికొమ్మదిన్నె గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్సీగా బొర్రా గోపి మూర్తి విజయం పట్ల ఉపాధ్యాయులు హర్షం

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సోమవారం చారిత్రాత్మక విజయాన్ని ఉభయగోదావరి జిల్లాల్లో సాధించిందని, సత్య సాయి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి,సుధాకర్, తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్నీ ఒకవైపు యుటిఎఫ్ ఒకవైపు నిలిచి సాగిన సంగ్రామంలో సోదర సంఘాలే సహకరించని స్థితిలో ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయులు ఇచ్చిన చారిత్రక విజయం అత్యద్భుతం. ఉపాధ్యాయ ఉద్యమానికి, సంక్షేమానికి జీవితాన్ని త్యాగం చేసిన చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి రోజున యుటిఎఫ్ ఎమ్మెల్సీగా గోపి మూర్తి విజయం సాధించడం ఉపాధ్యాయ లోకానికే గర్వించదగ్గ విషయం. చెన్నుపాటి ఆశయాల సాధనకు గోపి మూర్తి కృషి చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు, నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద చెన్నూపాటి ఫొటోకు పూల మాలలు వేసి చెన్నూపాటి లక్ష్మయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఎం.ఎల్. సి గా నేడు గెలుపొందిన బొర్రా గోపి మూర్తి గారి విజయానికి గుర్తుగా అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నాయకులు బాణా సంచా పేల్చి, మిఠాయిలు పంచి వారి ఆనందాన్ని వెలిబుచ్చారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి స్థలం మంజూరు చేయండి..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనానికి ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని ఇంచార్జ్ తహసీల్దార్ దేవేంద్ర కుమార్‌కు టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ రెడ్డప్ప వినతిపత్రం అందజేశారు. అలాగే ఎస్సీ కాలనీలో ఇల్లు లేని పేదలకు ఆర్డీటీ సంస్థ తరపున 125 ఇళ్ళు కట్టించడానికి సిద్ధంగా ఉన్నారని,వాటి నిర్మాణం కొరకు నివేశ స్థలాలు ఇవ్వాలని కోరారు.

11 నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

విశాలాంధ్ర-గోరంట్ల: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు మండల పరిషత్ కార్యాలయం నందు గల సమావేశ భవనం నందు ఈ నెల 11 వ తేది నుండి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నవీన్ కుమార్ తెలిపారు, (ఆర్.జి.యస్.ఎ.) కార్యాచరణ ప్రణాళిక 2025-26 %-%స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై 11.12.2024 నుండి 12.12.2024 వరకు మొదటి బ్యాచ్ మరియు 16.12.2024 నుండి 17.12.2024 వరకు రెండవ బ్యాచ్ రెండు రోజులు గోరంట్ల మండల పరిషత్ సమావేశ భవనము నందు శిక్షణా తరగతులను మండలం లోని గ్రామ పంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందికి నిర్వహించడం జరుగుతుందన్నారు,సమావేశానికి హాజరు కావాలని కోరారు

రేపటి నుండి స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: స్థానిక ఎంపిడివో సమావేశ భవనంలో బుధవారం నుండి రెండు విడతలుగా స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపిడివో అంజినప్ప తెలిపారు. ఈ నెల 11,12వ తేదీలలో నంబులపూలకుంట, మర్రికొమ్మ దిన్నె, పి.కొత్తపల్లి, పెడబల్లి, బలిజపల్లి, వంకమద్ది, ధనియానిచెరువు గ్రామ పంచాయతీల అధికారులకు,16,17 న గౌకనపల్లి, తూర్పు నడిమిపల్లి, పడమర నడిమిపల్లి, వెలిచలమల, మేకలచెరువు, ఎదురుదొన,తిమ్మమ్మ మర్రిమాను పంచాయతీల వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు రెవెన్యూ మినహా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా పాల్గొనాలని పేర్కొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ పంచాయతీ ఆఫీస్‌లో సోమవారం పదవి విరమణ పొందిన మల్లికార్జునతో పాటు అతని భార్యను సర్పంచ్ ఫ్లోరెన్స్ నిర్మల సోమన్న, విశ్రాంతి ఉద్యోగి డాక్టర్ సోమన్న, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, పంచాయతీ సిబ్బంది సన్మానించారు. గతంలో పంచా యతీ కార్యదర్శిగా ఇక్కడ విధులు నిర్వర్తించిన విజయమ్మ, చంద్రశేఖర్, ట్రెజరీ ఉద్యోగి చల్లా కిషోర్ చౌదరి, మొదటి వార్డ్ మెంబర్ నాగభూషణ, కోఆప్షన్ సభ్యుడు శర్మాస్, బిటి రమేష్, పదవీ విరమణ పొందిన మల్లికా ర్జున, కుటుంబ సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.